కళ్ల కలకలం..

- వేగంగా వ్యాప్తి చెందుతున్న వైరస్
- అశ్రద్ధ వద్దంటున్న వైద్యుల సూచన

వట్‌పల్లి(అందోల్): సర్వేంద్రియానం.. నయనం ప్రధానం. కళ్లు మనకు ప్రపంచాన్ని పరిచయం చేసే ప్రధాన జ్ఞానేంద్రియం. కళ్లను ఎంత జాగ్రత్తగా చూసుకుంటే అంత అద్భుతంగా ఈ ప్రపంచాన్ని ఆస్వాదించగలం. కంటికి ఏ చిన్న సమస్య వచ్చినా ఎర్రబడుతుంది. దుమ్ము, ధూళి మాత్రమే కాదు ఇన్ఫెక్షన్ సోకినపుడూ కంటికి ఎన్నో ఇబ్బందులు వస్తాయి. ప్రస్తుత సీజన్లో వచ్చే కళ్ల కలక కూడా సమస్యలను తెచ్చిపెడుతోంది. ఇది అంటువ్యాధి. ఇంట్లో ఒకరికి వస్తే అందరికీ వస్తుందని కంటివైద్య నిపుణులు చెబుతున్నారు.

కంజెక్టివైటిస్ అంటే కళ్ల కలకే..

కంటిగుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనక ఉండే పొరను కంజెటైవా అంటారు. కళ్లు తెరచి ఉండటంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్ల ఏదైనా ప్రభావం చూపించొచ్చు. దీంతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దానినే కళ్ల కలక అంటాం. ఇన్ఫెక్షన్ బ్యాక్టీరియా, వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది.

ఇది ప్రమాదకరమా?

సాధారణ కళ్ల కలక వస్తే వారం పాటు ఇబ్బంది పెట్టిన తర్వాత తగ్గిపోతుంది. అదే వైరస్‌తో కండ్ల కలక వస్తే మూడు వారాల పాటు ఉండొచ్చు. నవజాత శిశువులు, నెలలోపున్న వారికి వస్తే మాత్రం ప్రమాదకరంగా మారుతుంది. తెల్లని పొర నుంచి కంటి గుడ్డు, కార్నియాకు విస్తరిస్తే చూపు మందగిస్తుందది. కార్నియాకు ఇన్ఫెక్షన్ సోకి అల్సర్ వచ్చే అవకాశమూ ఉంటుంది. రంధ్రాలు పడే ఛాన్స్ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితి ఏర్పడితే చూపు కూడా పోయే అవకాశం ఉంది.

లక్షణాలు..

- కళ్లు ఎర్రబారుతాయి. కంట్లోంచి నీరు కారుతుంది. కంటిరెప్పలు ఉబ్బిపోతాయి.
- కళ్ల కలకలకు కారణమైన వైరస్‌తో సాధారణ జలుబు కూడా వస్తుంది.
- చిన్నపిల్లల్లో జ్వరం వంటి లక్షణాలు కలుగవచ్చు
- రాత్రి నిద్రపోయినపుడు అతుక్కొనిపోతాయి. ఊసులు వస్తాయి.
- కొంతమందికి మందులు వాడకపోయినా వారంలో తగ్గిపోతుంది.

నివారణ ఇలా..

- కంటికి సమస్యలు రాకుండా ఉండేందుకు యాంటీ బయోటిక్ డ్రాప్స్ వాడాలి.
- కళ్లను చల్లని శుభ్రమైన నీటితో తరచుగా శుభ్రం చేసుకోవాలి.
- కళ్ల కలక వచ్చిన వ్యక్తులకు దూరంగా ఉండాలి. వాళ్లు వాడిన వస్తువులు వాడొద్దు.



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

అశ్రద్ధ చేస్తే రెటినాపై ప్రభావం

ఈ వ్యాధి మనిషి నుంచి మనిషికి కలక ఉన్న వ్యక్తి వాడిన వస్తువులు కళ్లకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి సోకిన వారు ఇతరులకు దూరంగా ఉండాలి. ఎండ తీవ్రత తట్టుకునే విధంగా కంటి అద్దాలను ధరించాలి. వైద్యుల సూచనలతో యాంటిబయోటిక్స్ డ్రాప్స్ వాడాలి. కంటి పట్ల జాగ్రత్తలు వహించకపోతే, రెటినాపై చెడు ప్రభావం పడుతుంది.



షద్రక్, కంటి వైద్యుడు

అన్నివర్గాలకు సముచిత స్థానం

బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ పదవులతో గౌరవిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించిన కుర్ర సత్యనారాయణను పటాన్‌చెరు పట్టణంలో బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారందరికీ సముచిత స్థానాన్ని కల్పించడం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్‌కు చేసిన సేవను గుర్తించి కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎంపిక చేయటం మన ప్రాంతానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ యువ సేన సభ్యులు సుమన్, రమేష్ పాల్గొన్నారు.



సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న నీలం మధు ముదిరాజ్

సమస్యలు పరిష్కరించాలని వినతి

రామచంద్రాపురం (పటాన్‌చెరు): సంగారెడ్డి కలెక్టర్ శరత్‌ను భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి బుధవారం కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించినట్టు తెలిపారు. ఉద్యోగ విరమణ చెందిన బీహెచ్ఈఎల్ పెన్షన్ రాని ఉద్యోగులకు ఆసరా పెన్షన్ మంజూరు, ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో ఎంఎంటీఎస్ రైలు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆదర్శ్‌రెడ్డి, ఎల్‌ఐజీ కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

ఎరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్

సదాశివపేట(సంగారెడ్డి): ఎరుకల సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను ప్రవేశపట్టి బడ్జెట్లో రూ.60 కోట్లు కేటాయించడం హర్షనీయమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్ అన్నారు. సదాశివపేట పట్టణంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా కార్యాలయంలో ఎరుకుల సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ఎరుకలను ఏ ప్రభుత్వం కూడా గుర్తించలేదన్నారు. ఎరుకల సామాజికవర్గాన్ని గుర్తించి ఎరుకల ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే కర్ర సత్యనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఎరుకల సంఘం జిల్లా కార్యదర్శి తుల్జరామ్, నాయకులు సుభాష్, మహేష్, రాజు, దుర్గయ్య, సురేష్, సంతోష్, నర్సింలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎరుకల సామాజికవర్గ అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ గుర్తించడాన్ని అభినందిస్తూ పటాన్‌చెరు ఎరుకల సామాజికవర్గ నియోజకవర్గ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎరుకల సామాజికవర్గం ప్రధాన కార్యదర్శి రాజు, కుర్ర రాములు, ఎల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

సదాశివపేట(సంగారెడ్డి): అవినీతికి పాల్పడుతున్న అధికారులపై విచారణ చేపట్టాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం సదాశివపేటలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా లబ్ధి పొందుతున్న వికలాంగుల నుంచి డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

టీ హబ్‌లో తనిఖీలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: జిల్లా కేంద్రం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో స్టేట్ గుడ్ గవర్నెన్స్ టీమ్ బుధవారం రాత్రి తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా టీ హబ్‌లో అందుతున్న సేవలు తదితర విషయాలపై టీమ్ సభ్యులు డాక్టర్ పద్మజ, అనిల్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టీహబ్ ఇన్‌చార్జి రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యువకులకు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. చౌటక్కూర్ మండలంలో చెక్రియల్ గ్రామం యూత్ కాంగ్రెస్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, వైస్ ఎంపీపీ వీరేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు బుధవారం ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా మంజూరు చేసిన రూ.25 కోట్లతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.కోటితో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం జూకల్ శివారులోని కన్వెన్షన్ హాల్‌లో పలువురు లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీశ్వర్‌తో కలిసి లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక

రాష్ట్ర రజక సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు చాకలి ప్రశాంత్, స్థానిక బాధ్యులు ఇస్తూరి నర్సింహులు, శంకర్, కాంగ్రెస్ నాయకులు హలీంఖురేషి, నాగల్‌గిద్ద మండలం రేఖ్యానాయక్ తండా, లక్ష్యానాయక్ తండాకు చెందిన పలువురు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ముజమ్మిల్, పండరియాదవ్ పాల్గొన్నారు. ఖేడ్ ఎస్ఐగా నియమితులైన విద్యాచరణ్‌రెడ్డి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ప్రారంభం

సదాశివపేట(సంగారెడ్డి): ఉత్తమ బోధనకు, విద్యార్థుల తరగతి వారీగా కనీస సామర్థ్యాలు సాధించడానికి ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఉపయోగపడుతుందని ఎంఈఓ దండు అంజయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని సెయింట్ అంథోనీ పాఠశాలలో తొలిమెట్టు మౌళిక భాషా గణిత సామర్థ్యాల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రుద్రప్ప, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

తరగతి గదిలో ప్రదర్శించాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలను తరగతి గదిలో ప్రదర్శించాలని తొలిమెట్టు జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి అనురాధ, జీసీడీఓ సుప్రియ అన్నారు. ఆరు రోజుల పాటు హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు నిర్వహించే తొలిమెట్టు శిక్షణను బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఉపాధ్యాయులకు శిక్షణ

వట్‌పల్లి(అందోల్): విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించాలనే ఉద్దేశంతో తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందోలు ఎంఈఓ బండి కృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఉపాధ్యాయులకు వివిధ సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2నుంచి 8వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

‘మహాపడావ్’ను జయప్రదం చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9, 10వ తేదీలలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాపడావ్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లిఖార్జున్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

హత్నూర (సంగారెడ్డి): ప్రభుత్వం అందించే సబ్సిడీపై రైతులు పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ నర్సింహులు, జెడ్పీటీసీ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శారదాదేవి, ఎంపీఈఓ సువర్ణ, ఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నారాయణఖేడ్: కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అమరుల యాదిలో సామాజిక చైతన్యయాత్రలో భాగంగా నారాయణఖేడ్ ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్యయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంఘం ఖేడ్ డివిజన్ అధ్యక్షులు భూమాగౌడ్, నాయకులు అంజాగౌడ్, మల్లేశంగౌడ్, కృష్ణాగౌడ్, రాములుగౌడ్, సత్యనారాయణగౌడ్, సీపీఎం ఖేడ్ ప్రాంత కన్వీనర్ చిరంజీవి తదితరులు పాల్గొల్గొన్నారు.

పశువులకు టీకాలు

రాయికోడ్(అందోల్): మండలంలోని హస్నాబాద్ గ్రామంలో మండల పశువైద్య అధికారి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి రైతులు, పశుపోషకులకు సీజనల్ వ్యాధుల వ్యాప్తి, నివారణ చర్యలు, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత పశువైద్య శిబిరాలు, టీకాలు, మందుల పంపిణీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, పోషకులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలుషిత నీరు పరిశీలన

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నల్లాల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితమవుతుండటంతో సర్పంచ్ లావణ్యశ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డీఈ శ్రీనివాస్, ఏఈ ధరణి బుధవారం కాలనీలో ఇంటింటికీ వెళ్లి సరఫరా అయ్యే కలుషిత నీటిని పరిశీలించారు. నీటి నమూనాలు సేకరించి నర్సాపూర్ ల్యాబ్‌కు పంపించామని, వాటి ఫలితం తేలగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, వార్డుసభ్యుడు లింగం, నాయకులు నర్సింగరావు, నిఖిల్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు కృషి

రామచంద్రాపురం (పటాన్ చెరు): బీహెచ్ఈఎల్ కార్మిక హక్కుల సాధనకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని బెల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రహమాన్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం బెల్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు శ్రీరాములు, కొండారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మల్లికార్జున్, పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జహీరాబాద్ టౌన్: మండలంలోని అల్గోల్ బాలుర మైనార్టీ గురుకులంలో బుధవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ నరేంద్రబాబు, గురుకుల ప్రిన్సిపాల్ జమీల్, రాములు, వైద్య బృందం అఖిల, ఇమ్రాన్ పాల్గొన్నారు.

శాంతినగర్‌లో...

పట్టణంలోని శాంతినగర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని మాజీ కౌన్సిలర్ రాములు నేత ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

క్లుప్తంగా

నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

జిన్నారం(పటాన్‌చెరు): మున్సిపల్ పరిధిలోని కాలనీల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు వేసిన బోరుమోటారును బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

జిన్నారం(పటాన్‌చెరు): రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. బుధవారం జిన్నారం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన ఆరుగురు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకువచ్చేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చక్రపురి కాలనీ, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్ కమ్యూనిటీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులతో పాటు నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 21మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన రూ.6.54లక్షల చెక్కులకు బుధవారం జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

పటాన్‌చెరు టౌన్: నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని పటాన్‌చెరు ఎంపీపీ సుష్మాశ్రీ అన్నారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.

సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కాగా ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

మంత్రి ఆదేశంతో పిల్లల వివరాల సేకరణ

ఝరాసంగం(జహీరాబాద్): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన పిల్లలను ఆదుకోవాలనిట్విట్టర్ లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అధికారులు వివరాలు సేకరించారు. బుధవారం మండల పరిధిలోని బిడేకన్నె గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులతో పాటు వారి పిల్లలనుకలిసి వివరాలు సేకరించారు. వృద్ధుల కుమారుడు మనోజ్ఞబ్బాక లోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అదేవిధంగా కుమార్తె మానస బిడేకన్నె గ్రామంలో 4 తరగతి చదువుతుంది. పిల్లల చదువు నిమిత్తం తమ శాఖ ద్వారా పూర్తి సహాయం అందించబడుతుందని హామీ ఇచ్చారు. పిల్లల విద్యాభ్యాసం పూర్తయ్యేంత వరకు ప్రభుత్వపరంగా అన్ని విధాల చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రవీణ్, అంగన్వాడీ టీచర్ సునీత గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌని కూల్చివేతకు ఆమోదం

కోహీర్(జహీరాబాద్): పోలీసు బందోబస్తు మధ్య ఉత్కంఠ భరితంగా ప్రారంభమైన కోహీర్ మండలంలోని సజ్జపూర్ గ్రామ పంచాయతీ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. బుధవారం నిర్వహించిన సమావేశానికి ఒక వర్గం వారు గైర్హాజరు కావడంతో గౌని కూల్చివేతకు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. కూల్చివేత పనులను సైతం ప్రారంభించారు. దీంతో రెండు నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. 850 ఏళ్లకు పైగా పురాతనమైన గౌని కూల్చి వేయరాదని, మరమ్మతులు చేయాలని మరో వర్గంవారు వాదించారు. ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకోవడంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి మధ్యన గౌని కూల్చివేతకు, స్వాగత తోరణం నిర్మాణానికి గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించడంతో ఉత్కంఠకు తెరపడింది.

సంక్షిప్త వార్తలు

◆ సీపీఎం నుంచి బహిష్కరణ

నారాయణఖేడ్: సీపీఎం నాగల్‌గిద్ద మండల కార్యదర్శి, ప్రాంత కమిటీ సభ్యులుగా ఉన్న గణపతిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ ఖేడ్ ప్రాంత కన్వీనర్ సాతిని చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరించినందుకుగాను గణపతిని బహిష్కరించినట్టు తెలిపారు. పార్టీకి, అనుబంధ సంఘాలతో ఇక ఆయనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

◆ అర్హులకు దళితబంధు కేటాయించాలి

జిన్నారం(పటాన్‌చెరు): అర్హులైనవారికి దళితబంధు పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని నల్తూర్, జంగంపేట, లక్ష్మీపతి గూడెం, అండూర్ గ్రామాలకు చెందిన దళితులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

◆ మురుగుకాల్వల పనులు ప్రారంభం

నారాయణఖేడ్: పట్టణలోని పటేల్‌కాలనీలో మురుగుకాల్వల నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, కౌన్సిలర్ మాజీద్, శానిటరీ అధికారి శ్రీనివాస్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ క్రాంతి తదితరులతో కాలనీలో పర్యటించి మురుగుకాల్వలు నిర్మించాల్సిన స్థలాలను పరిశీలించి జేసీబీతో తవ్వకం పనులను ప్రారంభించారు.

◆ మరమ్మతులు చేపట్టాలని వినతి

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతి థియేటర్ నుంచి సబ్‌స్టేషన్ వరకు వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బొల్లారం ఆటో యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత వరప్రసాద్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

◆ కళ్ల కలకతో అప్రమత్తంగా ఉండాలి

కోహీర్(జహీరాబాద్): కళ్ల కలకతో అప్రమత్తంగా ఉండాలని కోహీర్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె వైద్య సిబ్బంది, ఆశావర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కళ్లకలక వ్యాధిపట్ల జాగ్రతలు తీసుకోవాలన్నారు.

◆ చెరకు రైతులు అధైర్యపడొద్దు

జహీరాబాద్ టౌన్: చెరకు రైతులు అధైర్యపడవద్దని బకాయి బిల్లులు పూర్తిగా ఇప్పిస్తామని సీడీసీ చైర్మన్ ఉమాకాంత్, ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కార్మిక అధ్యక్షుడు ఎంజీ రాములు చెరకు బకాయిలపై చేసిన ఆరోపణలో వాస్తవంలేదన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ మచ్చేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ, సర్పంచ్‌లు రాజు పాల్గొన్నారు.

◆ ఖేడ్ ఆర్డీఓగా వెంకటేష్

నారాయణఖేడ్: ఆర్డీఓగా వెంకటేష్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఆర్డీఓ కొమురయ్యను వారం రోజుల క్రితం బెల్లంపల్లి ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా ధర్మపురి తహశీల్దార్‌గా పనిచేసిన వెంకటేష్‌కు ఆర్డీఓగా పదోన్నతి కల్పిస్తూ ఖేడ్ ఆర్డీఓగా నియమించారు. ఈ మేరకు ఆయన సంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ శరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఖేడ్‌కు వచ్చి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

◆ హామీలు అమలు చేయాలి

మునిపల్లి(అందోల్): గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మునిపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికుల సంఘం సీనియర్ నాయకుల కుటుంబ సభ్యులను సన్మానించారు. నాయకులు అంజన్నగౌడ్, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

◆ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పటాన్‌చెరు: మియాపూర్ నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు మెట్రో రైల్ విస్తరణతో పాటు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇస్నాపూర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

విజయ్‌చౌహాన్‌కు ఐఐటీలో సీటు

జహీరాబాద్ టౌన్: మండలంలోని అల్గోల్ బాలుర మైనార్టీ గురుకులం విద్యార్థికి ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటు వచ్చిందని ప్రిన్సిపాల్ ఎస్‌కే జమీల్ తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో విజయ్‌చౌహాన్‌కు ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంక్ సాధించాడని తెలిపారు.

◆ పటాన్‌చెరు క్రైమ్ సీఐగా శ్రీనివాస్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు క్రైమ్ సీఐగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పటాన్‌చెరు సీఐ లాలూనాయక్ క్రైమ్ సీఐగా విధులు నిర్వహించగా ఇటీవల పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్‌రెడ్డికి డీఎస్పీగా పదోన్నతి రావడంతో ఆయన వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో లాలునాయక్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న క్రైమ్ సీఐ పోస్టుకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి పదోన్నతిపై క్రైమ్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

◆ సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి

రామచంద్రాపురం(పటాన్ చెరు): రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని కార్పొరేటర్ పుష్పనగేష్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.

◆ నియామకం

జహీరాబాద్: జహీరాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఆనెగుంట గ్రామానికి చెందిన తట్టు నారాయణయాదవ్‌ను నియమించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కలిసి నారాయణ యాదవ్‌కు నియామక పత్రం అందజేశారు. ఎంజి రాములును పార్టీ నుంచి సస్పెండ్ చేసినందున ఆయన స్థానంలో నారాయణను నియమించారు.

◆ న్యాయ అవగాహన సదస్సు

సంగారెడ్డి టౌన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంతరావు ఆధ్వర్యంలో బుధవారం ఇస్మాయిల్ ఖాన్‌పేట్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్డి హ్మంతరావు, కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.